TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

అనునిత్యం అక్షరసత్యం

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 02 | సంచిక : 349 | శనివారం 08 - 03 - 2025 | ఎడిటర్ : సీతార్ల సురేష్ | పేజీలు : 8 | వెల : 6 /-

## నిజామాబాద్ జిల్లా ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణ

### 96.5% హాజరు

**జనం వెలుగు, నిజామాబాద్:–** ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపూడి రవికుమార్ తెలిపారు. జిల్లాలో మొత్తం 18,649 మంది విద్యార్థులలో 17,997 మంది హాజరయ్యారు, 652 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 96.5% విద్యార్థులు పరీక్షలు రాశారు. ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీలు యదగిరి, ఖాదర్ షరీఫ్ ధర్పల్లి, భీంగల్, మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు. పరీక్షల భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, హై పవర్ కమిటీ, బల్క్ అధికారి, కస్టోడియన్లు 49 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లా ఇంటర్ విద్యాధికారి నిజామాబాద్ పట్టణంలోని కంటేశ్వర్ ఎస్సార్ జూనియర్ కళాశాల, మహాత్మా జ్యోతిబపూలే జూనియర్ కళాశాల, మక్లూర్, నందిపేట్, ఐలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలను తనిఖీ చేసి సమీక్షించారు. హై పవర్ కమిటీ శ్రీనాథ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర ఖిల్లా జూనియర్ కళాశాల, సిఎస్ఐ జూనియర్ కళాశాల, నిర్మల హృదయ కళాశాల, కాకతీయ జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలను తనిఖీ చేసి పరీక్షల నిర్వహణను సమీక్షించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 21 పరీక్ష కేంద్రాలను, సిటింగ్ స్క్వాడ్ బృందాలు 6 పరీక్ష కేంద్రాలను, బల్క్ అధికారి బుద్ధిరాజ్ 3 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగాయని అధికారులు వెల్లడించారు.

## నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌గా సాయి చైతన్య నియామకం



**జనం వెలుగు, నిజామాబాద్:** మార్చి 7 తెలంగాణ రాష్ట్రంలో భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియడంతో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఐ పి ఎస్ బదిలీలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల్లో, నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్‌గా సాయి చైతన్యను ప్రభుత్వం నియమించింది. గతంలో సిపిగా పనిచేసిన కల్మేశ్వర్ ఐదు నెలల క్రితం హైదరాబాదులోని ట్రైనింగ్ సెంటర్‌కు బదిలీ అయ్యారు. ఆ తరువాత జిల్లాలో ఇన్చార్జి సిపిగా పాలన కొనసాగింది. 2016 బ్యాచ్‌కు చెందిన సాయి చైతన్య, యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా పని చేశారు. తాజా బదిలీలలో ఆయన నిజామాబాద్ జిల్లా సిపిగా నియమితులయ్యారు.

## జర్నలిజంలో మహిళల ప్రతిభా ప్రదర్శన
## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





**జనం వెలుగు, నిజామాబాద్:** మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూనే, జర్నలిజంలో కూడా తమదైన ముద్ర వేస్తున్నారని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి రాజశ్రీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో మహిళలు పురుషులతో సమానంగా కృషి చేస్తూ, జర్నలిజం వృత్తిలో ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధులుగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు. వృత్తి తీరుతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న మహిళా పోలీస్ స్టేషన్ సీఐ శ్రీలత మాట్లాడుతూ, “మహిళలు ఎక్కడ గౌరవించబడతారో, అక్కడ అభివృద్ధి సాధ్యమవుతుంది” అని పేర్కొన్నారు. మహిళలు సమాజ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి భాగస్వామ్యం లేకుండా సమాజ పురోగతి అసాధ్యమని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మహిళా జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బైర శేఖర్, బీజేపీ మాజీ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్కూల్ యూనిఫాం కుట్టడానికి మహిళలు సిద్ధంగా ఉండాలి.
## డి ఆర్ డి ఓ సాయంగౌడ్




**జనం వెలుగు, నిజామాబాద్:–** రాబోయే విద్యా సంవత్సరానికి స్కూల్ యూనిఫాం కుట్టడానికి మహిళలు అందరూ సిద్ధంగా ఉండాలని,అందుకై ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. రెండు రోజులు గా స్థానిక కలెక్టర్ కార్యాలయం లో నిర్వహిస్తున్న శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొని మహిళా టైలర్ లకు మార్గనిర్దేశం చేశారు. గత సంవత్సరం మహిళలు విజయవంతంగా యూనిఫాం కుట్టించి సకాలంలో స్కూల్ కు పంపిణీ చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సంవత్సరంలో కూడా అన్ని స్కూల్ విద్యార్థులకు మహిళా సంఘాల సభ్యుల ద్వారానే కుట్టించడం జరుగుతుందని, అందుకు అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమాల్లో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్ డీపీఎం సాయిలు, సంధ్యారాణి, రాజేందర్, రిసోర్స్ పర్సన్ మాధవి, పద్మ, సుజాత, మంజుల, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## జన ఔషధి కేంద్రాల ద్వారా పేదలకు ఎంతో మేలు
### జన ఔషధి కేంద్రాల గురించి తగు ప్రచారం చేయండి
### డాక్టర్లను కోరిన ఎంపీ అర్వింద్



**జనం వెలుగు, నిజామాబాద్:–** జన ఔషధి కేంద్రాల ద్వారా పేదలకు అతి తక్కువ ధరలకు మందులు అందుతున్నాయని, దీని ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు కలుగుతోందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి అన్నారు. 7వ జన ఔషధీ దివస్ సందర్భంగా శుక్రవారం నిజామాబాద్ నగరంలోని నాందేవ్ వాడలో గల జన ఔషధీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు అది తక్కువ ధరల్లో మందులు అందిస్తున్న ప్రధాని మోడీకి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. అనంతరం ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ జన ఔషధీ కేంద్రాల ద్వారా అతి తక్కువ ధరలో లభిస్తున్న మందుల గురించి డాక్టర్లందరూ విరివిగా ప్రచారం చేయాలని కోరారు. నిజామాబాద్ నగరంలో నాలుగు జన ఔషధి కేంద్రాలు నడుపుతున్న నిర్వాహకుడు రితేష్ ని అభినందించారు. జిల్లాలో మరిన్ని జన ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు తగిన సహాయం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు వడ్డి మోహన్ రెడ్డి, నాగోల్ల లక్ష్మీనారాయణ, ఎర్రం సుధీర్, పంచరెడ్డి ప్రవళిక శ్రీధర్, ఇప్పకాయల కిషోర్ , నిచ్చెంగ్ కృష్ణ, బస్సాపూర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుకు ప్రయాణించాలి



**జనం వెలుగు, నిజామాబాద్:–** మహిళలు సమాజంలో అన్ని రంగాల్లో ముందుకు రావాలని, ప్రతిభను కనబడుచాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత తెలిపారు. శుక్రవారం నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ,ప్రపంచంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని దానికి అనుగుణంగా మహిళలు ఉన్నత చదువులు చదువుకొని శక్తివంతులై అన్ని రంగాల్లో ముందుకు రావాలని అన్నారు. మహిళల ఆత్మ రక్షణ కోసం కరాటే లాంటి శిక్షణ తీసుకోవాలని జ్ఞానాన్ని పొందాలని సమాజంలో మహిళలపై జరుగుతున్నటువంటి దాడులు, అత్యాచారాలు నివారణకై చట్టాల మీద అవగాహన పొందాలని తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి కనకదుర్గ , ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి ఆశా లత , రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస్ , డిఎల్ఎస్ఎ సెక్రటరీ పద్మావతి, న్యాయమూర్తులు కుష్బూ ఉపాధ్యాయ, చైతన్య బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ ప్రధాన కార్యదర్శి వసంతరావు ట్రెజరర్ దీపక్ లైబ్రరీ సెక్రటరీ పిల్లి శ్రీకాంత్,మహిళా న్యాయవాదులు కవితా రెడ్డి, నీరజ, పరిపూర్ణా రెడ్డి, రజిత, మానస, అపూర్వ, రమ, కల్పన, స్నేహ, అంజలి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**జనం వెలుగు, నిజామాబాద్:–** నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్, టీఎన్జీవోస్ కార్యవర్గ సభ్యులు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు నేరెళ్ల శ్రీను, సర్దార్ బిరేందర్ సింగ్, జిల్లా కోశాధికారి జి. చైతన్య కృష్ణ, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణాలో, తాగు,సాగు నీటి రంగానికి గొడ్డలి పెట్టు.
### బనక చర్ల ద్వారా 200 టిఎంసిల కృష్ణ జలాల తరలింపుకు బాబు కుట్ర



**జనం వెలుగు ఆర్మూర్:–** రానున్న రోజుల్లో తెలంగాణాకు తాగు, సాగు నీటిపై తీవ్ర పరిణామాలను రాష్ట్ర ప్రజలు ఎంతో ఎదుర్కోనున్నారని మాజి మంత్రి, ప్రస్తుత ఎంఎల్ఏ హరీష్ రావు ఆందోళన వ్యక్తం చేశాడు. గోదావరి, కృష్ణా జలాలో తెలం గాణ వాటాను సహితం ఎపి తమ ఇష్టానుసారంగా తరలించేందుకు కుట్రలు పన్నితే సిఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పట్టింపు లేకుండా వ్యవహారిస్తున్నారని ఆయన విమర్శించాడు. బనక చర్ల ద్వారా ఎపికి నీటిని తరలిస్తే తెలంగాణాకు ఏమి నష్టమని ఎపి సిఎం చంద్రబాబు స్పష్టంగా మాట్లాడిన ఒక్కరు గట్టిగా స్పందించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశాడు.బనక చర్ల ద్వారా సుమారు 200 టిఎంసిల కృష్ణా నీటిని తరలించుకు చంద్రబాబు కుట్రలు చేస్తున్నాడని ఆయన ఆరోపించాడు. గత మూడు నెలలు గా నాగార్జున సాగర్ కుడి కాలువ నుండి ప్రతి రోజు 10 వేల క్యూసెక్కుల నీటిని ఏపికి తరలిస్తే రాష్ట్ర ఎందుకు మౌనంగా ఉందో అర్థం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు.తెలంగా ణ నీటి ప్రయోజనాలు ఈ సర్కారుకు పట్టవా పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి బాబు అక్రమంగా నీటిని తరలించుకు పోతుంటే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొద్దు నిద్ర పోవడం ఏంటని ఆయన ప్రశ్నించాడు. బాబు, రేవంత్, బిజెపి పార్టీ మధ్య గల లోపాయికారి ఒప్పందం ఏమిటని ప్రజలకు చెప్పాలని ఆయన అన్నాడు.

## ఎస్సి వర్గీకరణ, బిల్లు ఆమోదింప జేసిన సిఎం
### మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెర భూమన్న




**జనం వెలుగు, ఆర్మూర్:–** గత కొన్నాళ్లుగా మాదిగ సంఘాల నాయకులు చేస్తున్న పోరాట ఫలితంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సి వర్గీకరణ బిల్లు ఆమోదించి నందుకు మాదిగ సంఘాల తరపున మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెర భూమన్న సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలను తెలిపాడు. ఎస్సి వర్గీకరణ బిల్లును ఈ నెల 6 (మార్చి 2025)న దాదాపు 6 గంటల పాటు జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ముసాయిదా బిల్లును ఆమోదింప జేసిన తెలంగాణ రాష్ట్ర సిఎం ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలను ఆయన తెలిపాడు. సామాజిక న్యాయానికి కట్టుబడి ఇచ్చిన మాట ప్రకారం నిబద్ధతతో మాట నిలబెట్టు కున్న కాంగ్రెస్ పార్టికి ప్రభుత్వానికి మంత్రివర్గానికి తెలంగాణ రాష్ట్ర మాదిగ ఎస్సి ఉప కులాలందరు రుణపడి ఉంటారని ఆయన తెలిపాడు. ఎస్సీ వర్గీకరణ పై లేని పోని అపోహలు సృష్టించి సాగదీసి పబ్బం గడుపుకునే వారి పట్ల మాదిగలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరాడు.

## ప్రాథమిక ఆరోగ్య, కేంద్రానికి స్థల పరిశీలన చేసిన ఎంఎల్ఏ



**జనం వెలుగు, ఆర్మూర్:–** ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోసం శు క్రవారం ఆర్మూర్ ఎంఎల్ఏ పైడి రాకేష్ రెడ్డి స్థల పరిశీలన చేశాడు. గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు వైద్యం అందించడానికి గాను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఎంతో అవసరమని ఎంఎల్ఏ అన్నాడు. ప్రాథమి క దశలో చిన్న చిన్న చికిత్సల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఎంతో ఉపయోగ పడతాయని ఆయన అన్నాడు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ కార్యదర్శి హారిక, మండల సర్వేయర్ రత్నాకర్, ఆర్ఐ దశరథ్ తథిత రులు పాల్గొన్నారు.

## ప్రాథమికోన్నత పాఠశాల లో మహిళ దినోత్సవ వేడుకలు



**జనంవెలుగు, నందిపేట్:–** మండలంలోని చింరాజ్ పల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందిపేట్ మండల విద్యాశాఖ అధికారి అవధూత గంగాధర్ హాజరు కావడం జరిగింది, ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల మాతృ మూర్తలకు వివిధ ఆటల పోటిలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపధ్యాయులు మధవ రెడ్డి, పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపధ్యాయులు లాలేశ్వర్, పాఠశాల చైర్మన్ తోట రవి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు తోట సంధ్య ఉపాధ్యాయ బృందం, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తూర్పు నరేందర్ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.